మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు




తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలకు అందరూ ఆహ్వానితులే : కెసిఆర్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 118 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 26 ఏప్రిల్ 2025

# సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**హైదరాబాద్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం మినహాయింపునిచ్చింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరు కావాలని నాంపల్లి ఎక్సైజ్ కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న రేవంత్ రెడ్డికి అధికారిక కార్యక్రమాల వల్ల కోర్టుకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి కొంత ఊరట లభించినట్లు యింది. అయితే, ఈ కేసులో న్యాయస్థానం తదుపరి విచారణను కొనసాగించనుంది. ఈ వివాదం 2024 మే 5న కొత్తగూడెంలో జరిగిన

వివరాలు 2లో

# పాక్ పౌరుల జాబితా పంపండి



- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో

వివరాలు 2లో

## కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్






## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

వివరాలు 2లో

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

- సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి







## సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

- నిరాకరించిన ఢిల్లీ కోర్టు

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు,24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరుకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు.

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

- మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని

వివరాలు 2లో



## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

- ప్రకటన విడుదల చేసిన డిజిపి

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,24(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

'జన జాతర' సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా స్పందించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై ఫిర్యా దు చేశారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా నకిలీ వీడియోను సృష్టించి, దానిని సోషల్ మీడియాలో షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీంతో రేవంత్‌రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది.

# కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ తెలంగాణ జాతి పిత పాటను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో కలిసి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ పాటను మానుకోట ప్రసాద్ రచించగా, గానం సాకేత్ అందించారు. ఈ పాటకు స్వరాలు మిథున్ కూర్చారు. డీవోపిగా అజయ్ కొడం కొనసాగగా.. దీనికి సహకారం మద్దెల సందీప్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు– మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు– కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్‌ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు– (1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

## - నిరాకరించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ:ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** 'నేషనల్ హెరాల్డ్ ' మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు నోటీసులు జారీచేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడి) ఫిర్యాదు (అభియోగపత్రానికి సమానమైనది)ను కొత్త చట్టం నిబంధనల కింద విచారణకు స్వీకరించలేమని ప్రత్యేక జడ్జీ విశాల్ గోగ్నే తెలిపారు. 'అభియోగపత్రంలో కొన్ని దస్తావేజులు మిస్ అయ్యాయి. వాటిని ఈడి దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఆ తర్వాతే నోటీసు ఇవ్వాలో వద్దో అన్నది కోర్టు నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేసింది. 'తామేమి దాచడం లేదు' అని ఈడి కోర్టుకు తెలుపుకుంది. కాగా జడ్జీ విచారణను మే 2కు వాయిదా వేశారు.




# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు–ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు– మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసివేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు– జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు–న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు– అకాల వర్షాలు, ఇటు– రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

## ● మాజీ ఐజి ప్రభాకర్ రావు బెయిల్ పిటషన్‌పై విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు– పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

## ● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్‌ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి–కై–నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040–23451072 /040–23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## ● సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి




**హైదరాబాద్,24(పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.భారత్ సమ్మిట్ – 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భు తాలు సృష్టిస్తున్నా మని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

## ● ప్రకటన విడుదల చేసిన డిజిపి

**హైదరాబాద్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవాలకు అందరూ ఆహ్వానితులే : కెసిఆర్







- **అన్ని ఉపాధ్యాయ,ఉద్యోగ, పెన్షనర్స్ సంఘ నేతలను ఆహ్వానించిన బిఆర్ఎస్ అధినేత**
- **హుజరాబాద్ పట్టణానికి చెందిన PRTU-తెలంగాణ రాష్ట్ర నేతకు ప్రత్యేక ఆహ్వానం**

**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గడ్డమీద టిఆర్ఎస్ పార్టీ నేటికి 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా అన్ని సామాజిక వర్గాలు ఏకమై తెలంగాణ సాధించుకొని, 10 సంవత్సరాలు పూర్తి కాలం ముఖ్యమంత్రిగా పనిచేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క ఆకాంక్షలను నెరవేర్చి, సంక్షేమ పథకంలో తీసుకుపోయిన సందర్భంలో ప్రజల భాగస్వామ్యంలో ఈ ఉత్సవాలు జరిపేందుకు నిశ్చయించుకున్నట్లు పార్టీ వర్గాలు వెలిబుచ్చాయి. 27న జరిగే ఇట్టి ఉత్సవాలు ఎలుకతుర్తి మండల కేంద్రం చింతలపల్లి గ్రామం వేదిక అయినందుకు ఆ ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకుంటున్నారు. బహిరంగ సభకు పట్టణాలు ,గ్రామాలకు గ్రామాలు కార్మికులు కర్షకులు రైతులు, యువతి యువకులు మహిళలు వృద్ధులు, వయోభేదం లేకుండా వివిధ కుల సంఘ నాయకులు,ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మిక ఐక్య పోరాట సమితి సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామ గ్రామాన పల్లెల తిరిగి సభకు ప్రజలందరూ వచ్చి విజయవంతం చేయాలని గులాబీ బాస్ కు బతుకమ్మలతో, పీరీలతో బోనాలతో ,డప్పు చప్పులతో, కోలాటాలతో, రంగవల్లులతో సాదించుకున్న తెలంగాణను ఈ వేదికగా సంబరం జరుపుకోవాలని గులాబీ బాస్ కోరిక నెరవేర్చాలని ఈ సందర్భంగా పార్టీ వర్గాలు ప్రజలను నేతలను అప్రమత్తం చేశారు. గులాబీ దండును గుండె గుండెకు చేరాలని పల్లె పట్టణం అనే తేడా లేకుండా సభకు రావాలని ఇదివరకే రెండు రోజుల క్రితం మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలలో ఉండే ప్రజలు వేల సంఖ్యలోఎద్దుల బండిలప్రభలు కదంతొక్కి రావాలని నిశ్చయించారు. ఇదివరకే రెండు రోజుల క్రితం పాలకుర్తి, వర్ధన్నపేట, ములుగు, జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గాలనుండి ఎద్దుల బండి లు ప్రభలు బయలుదేరినట్టు సమాచారం. ఇట్టి సభకు ప్రజలు తండోపతండాలుగా 15 నుండి 20 లక్షల వచ్చేటట్లు సభ ఏర్పాట్లు చేస్తున్నారు .పార్టీ వర్గాలు వారికి భోజన వసతి, తాగునీటి సౌకర్యం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇట్టి సభ విజయవంతం కావాలని నిమ్నస్థాయి నుండి ఉన్నత సాయి శ్రేణులు రాత్రి పగలు అనే తేడా లేకుండా అహర్నిశలు నెలరోజుల నుండి కృషి జరుగుతుందని సభాధ్యక్షులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కార్యకర్తలు అత్యంత ఉత్సాహంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రతి ధాన్యంగింజను కొనుగోలు చేస్తాం

**- ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు**




**ఖానాపూర్, ఏప్రిల్ 25, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలం ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం పరిధిలోని ఖానాపూర్, ధర్మారావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట, మనుబోతులగడ్డ బండమిదిమామిడి తండా, అశోక్ నగర్ సెంటర్స్ ను ప్రారంభించిన ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేస్తామని మరియు సన్న ధాన్యం కు బోనస్ వస్తుందని రైతులు ఎవరు అదెర్య పడవద్దు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందాని చెప్పారు పిఏసిఎస్ సీఈఓ ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది రాజు, వినయ్, రైతు సంఘుల సభ్యులు, అమాలి సంఘం వారు పాల్గొన్నారు

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో సిపిఆర్‌పై అవగాహణ





**నర్సంపేట,ఏప్రిల్ 25, (పీసీడబ్ల్యూ న్యూస్):** ముగ్దుంపురంలో జయముఖి ఫార్మసీ కళశాల యొక్క జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న స్పెషల్ క్యాంప్ లో నేడు సి పి ఆర్ యొక్క ప్రాముఖ్యత మరియు సి పి ఆర్ చేసే విధానం పై గ్రామస్తులకు అవగాహణ కల్పించబడినది. నేటి జీవన శైలిలో ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించకపోవడం వల్ల గుండె సంబందిత వ్యాధులకు గురైతున్నారు.ఒక మనిషి హఠత్తుగా అపస్మారక స్థితిలో వెళ్ళి కిందపడి పోయునపుడు డాక్టర్ దగ్గరికి తీసుకవెళ్ళే ముందు సి పి ఆర్ వంటి ప్రాథమిక చికిత్స అందించడం ద్వార మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు. శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మ్యానిక్యూస్ ఉపయోగించి ఫార్మ్ డి విద్యార్థులైన అభిచంద్ర మరియు ఆంక్షిత గ్రామస్తులకు సి పి ఆర్ ఎలా చేయాలి ఎన్ని సార్లు చేయాలి మరియు పిల్లలకు మరియు పెద్దలకు సి పి ఆర్ చేసె విధానంలో వ్యత్యాస గురించి వివరించారు.గ్రామస్తులతో సి పి ఆర్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫోగ్రాం ఆఫీసర్ అశ్విన్ కుమార్ అధ్యాపకురాలు శ్వేత మరియు విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సమావేశం




**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ సర్క్యూట్ హౌస్ రోడ్డు, హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ కార్యాలయంలో నేడు(శనివారం) ఉదయము 10 గంటలకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సమావేశానికి జాతీయ, రాష్ట్ర నేతలు పాల్గొంటున్నారని, కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని.. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు తప్పకుండా హాజరు కావాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా సమన్వయకర్త చిన్న పెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.**'దళితరత్న" అవార్డు గ్రహీతలకు సన్మానం...** ఈ సమావేశంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మన సంస్థ తరపున "దళిత రత్న" అవార్డులు పొందిన నాయకులకు సన్మానం కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన సంస్థ జాతీయ సలహాదారులు గుండాల నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు దొమ్మటి సుదర్శన్ బాబు, జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్, ఇతర జాతీయ, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు.

## రేపు జరిగే రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

- **ఊరు, వాడ ఉప్పెనలా కదిలి రండి**
- **బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి**



**పరకాల, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎలుకతుర్తి మండల కేంద్రంలో రేపు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు గ్రామాలకు గ్రామాలు ఉప్పెనలా గులాబీ దండై కదిలి రావాలని, మహిళలు బోనాలు బతుకమ్మల తో తరలివచ్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలని వెలిగితే చాటి, జనసాంద్రమై ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దాం అని పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబి సైనికులు కదిలి రావాలని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి కనీ విని ఎరుగని రీతిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పరకాలను అభివృద్ధి చేశారని తెలిపారు. అలాంటి అభివృద్ధి ప్రదాత ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను ఈ నెల 27న(రేపు-ఆదివారం) నిర్వహిస్తున్నారని, ఈ బహిరంగ సభకు ఒక్కరితో మొదలై, లక్షలాదిగా తరలివచ్చి, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతం చేయాలని గంట కళావతి కోరారు.

## మలేరియా కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డిప్యూటీ కమిషనర్ జగన్

- **ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పాదయాత్ర**





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 25,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ మలేరియా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్కిల్ ఎంటమాలజీ,శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సంద ర్భంగా సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు.తిరిగి సర్కిల్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా మలేరియా నిర్మూలన కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో మలేరియా నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దోమ కాటు ద్వారా మలేరియా ఎలా సంక్రమిస్తుందో వివరించారు.మస్కిటో లార్వాను చూపిస్తూ అనాఫిలిస్ మస్కిటో ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతున్నదని ప్రజలకు అవగాహనను కల్పించారు.కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ మాట్లాడుతూ లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కాప్రా సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో నీటి నిలువ ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా అభివృద్ధి చెందకుండా తీసుకునే చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ సుదర్శన్,ఎంటమాలజీ, శానిటేషన్,సూపర్వైజర్లు ఎంట మాలజీ శానిటేషన్ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## హిందువులారా మేల్కోనండి



**ఆత్మకూర్, ఏప్రిల్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆత్మకూరు వేణుగోపాలస్వామి ఆలయం నుండి ఆత్మకూర్ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ ఊరేగింపు చేసి దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు గారు హాజరై మాట్లాడుతూ దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారు,ఈ దేశంలో ఉన్న కొంతమంది ముస్లింలు మాత్రం హిందువులపై దాడులు జరిగితే మాత్రం స్పందించరు. అదే పాలస్తీనా లో దాడులు జరిగితే మాత్రం రోడ్డున ఎక్కి ధర్నాలు నిరసనలు చేస్తారు. వారికి తోడు కొంత మంది హిందువుల మద్దతు. మరి పశ్చిమబెంగాల్లో కొన్ని రోజులుగా హిందువుల మీద దాడులు జరుగుతున్నాయి. నిన్న జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై దాడులు జరిగాయి. కానీ సెక్యులరిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను జెండాలు మోసే బానిసలుగానే చూస్తున్నాయని ఇప్పటికైనా కూడా హిందువులు మేల్కొని సంఘటితమై ఈ దేశాన్ని ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క హిందువు సంఘటితమై ఉగ్రవాదులు గాని దేశములో ఉన్నటువంటి సెక్యూరిజం ముసుగులో ఉన్నటువంటి రాజకీయ పార్టీలను బొంద పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఓటు బ్యాంకు రాజకీయం కోసం మన జీవితాలను భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఇప్పటికైనా అది గ్రహించి ప్రతి ఒక్క హిందువు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు కిసాన్ మోర్చా ని,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి ఓ బి సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్ మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు భయ్యా రమరాజు మానగాని శంకర్ బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత వివిధ గ్రామాల కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరుల ప్రార్థనలు

**టేక్మాల్, ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో టూరిస్టులపై ఉగ్రవాదులు 27 మందిపై కాల్పులు జరిపి చంపడం చాలా బాధాకర విషయం అని ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని టేక్మాల్ ముస్లిం మత పెద్దలు అన్నారు. శుక్రవారం టేక్మాల్ లో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలో పాల్గొని అమరులైన వారికి సంతాపం తెలిపారు. హిందుస్థాన్ జిందాబాద్. పాకిస్తాన్ ముర్దాబాద్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ సలీమ్ మాట్లాడుతూ భారత్ పై ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న భారతీయులుగా తామంతా అండగా నిలుస్తామన్నారు. దాడులకు ఇస్లాం మతం ఏనాడు ప్రోత్సహించదని అన్నారు. మ తం పేరుతో అల్లర్లు సృష్టించే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్



**కురవి, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం హరిదాస్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కురవి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధారావత్ రఘు,శ్రీలత వివాహానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్ తో నాయకులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు తరలిరావాలి

### - మానుకోటలో ఇంటి ఇంటికి ప్రచారంలో పాల్గొనీ మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించిన మాజీ మంత్రిసత్యవతి రాథోడ్





**మహబూబాబాద్ ఏప్రిల్ 25(పి.సి.డబ్ల్యూ న్యూస్):** పట్టణ కేంద్రంలోని 35 వార్డ్ లో (చలో వరంగల్) బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు తరలిరావాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొని మహిళలకు బొట్టుపెట్టి బిఆర్ఎస్ సభకు ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. పాల్గొన్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గద్దె రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్,అశోక్ నాయక్, జనార్ధన్, గోరంట్ల రాజు,మహమ్మద్ షరీఫ్,రంజిత్,సుధాగాని మురళి,సుమన్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా పరిశీలకుడిగా సీనియర్ కాంగ్రెస్ నేత నమిండ్ల శ్రీనివాస్



**హనుమకొండ, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పీసీసీ జిల్లా పరిశీలకులుగా ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ బుధవారం హసన్పర్తి మండలంలోని కోమటిప ల్లికి చెందిన పీసీసీ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ ని కరీంనగర్ జి ల్లా పరిశీలకునిగా పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. రానున్న సంస్థాగత ఎన్నికలను పరిశీలించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు టీ-పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, టి-పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఈ నియామకం తనపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నమిండ్ల శ్రీనివాస్ తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు...

**పెద్దపెల్లి:ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, కాచాపూర్, కీచులాటపల్లి, కుమ్మరికుంట గ్రామాల్లో సింగిల్ విండో , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఉద్యమ సారధి విరాహత్ అలీ జన్మదిన వేడుకలు

- టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్
- జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పల్లి శ్రీహరి
- జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని మధు
- దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమళ్ళ సహదేవ్
- కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్





**కురవి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలకేంద్రంలోని శ్రీవీరభద్రస్వామివారి, భద్రకాళీ అమ్మవారి ఆలయాలలో టియుడబ్ల్యూజే రాష్ట్రఅధ్యక్షులు, జర్నలిస్ట్ ల ఉద్యమసారధి విరాహత్అలీ జన్మదినం సందర్భంగా ప్రత్యేకపూజలు.జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న, అవిశ్రాంతంగా పర్యటిస్తూ జర్నలిస్ట్ లకు ఆపదవచ్చిన, అవసరం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ నేనున్నానని భరోసాను, ధైర్యాన్ని ఇస్తున్న విరాహత్అలీ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో జరిగిన ఈ.. కార్యక్రమంలో కురవి ఆలయం చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమళ్ళ సహదేవ్, కురవి మండల అధ్యక్షుడు గుంటి సురేష్, మండలనాయకులు రోషయ్య, నిలుగొండ రాజు, పిడమర్తి ఉపేందర్, నాగేశ్వరరావు, గణేష్, నవీన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి...

- TUCI తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్...



**గోదావరిఖని,ఏప్రిల్25(పీసీడబ్ల్యూ న్యూస్):** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) శుక్రవారం రోజున గోదావరిఖనిలో 139వ మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా TUCI జిల్లా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో TUCI జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం మార్త రాములు తూళ్ల శంకర్ ఇనుగాల రాజేశ్వర్ కలవల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీనివాస రామానుజ పూర్వ విద్యార్థుల ప్రభంజనం





**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండ పట్టణంలోని శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో సూరం నవనీత్ (బైపీసీ)లో 440 గాను 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరానికి చెందిన ఏ వైష్ణవి 990 మార్కులు, మనస్వి 980 మార్కులు, టీ విజయ్ 977 మార్కులు, వసంత్ రెడ్డి 974 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీనికి కారణం పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ అందించిన మార్గ నిర్దేశంతో ఈరోజు ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ అరుణ-రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని, విద్యలో రాణించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు స్థల పరిశీలన...





**బెజ్జంకి,ఏప్రిల్25(పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణాలు చేపట్టాలో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమతులు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతులు తెలిపారు.బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ.47 కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నది. గతంలో 2023-24 విద్యా సంవత్సరంలో సిద్దిపేట డిగ్రీ కాలేజీలో నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ కింద మరో కాలేజీ మంజూరు కావడంతో, దాన్ని జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీకి మార్చారు. ఈ కళాశాలను కోరుట్లలోని ప్రభుత్వ భవనంలో కొనసాగించారు. అయితే అప్పటి ప్రభుత్వం వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిందే తప్ప దానికి యూనివర్సిటీ గుర్తింపును కల్పించే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు లేక, ఏ యూనివర్సిటీ అటానమస్ కింద పరీక్షలు రాయాలో తెలియని సందిగ్ధంలో విద్యార్థులు కొట్టుమిట్టాడే వారు. ఇలాంటి తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసుకొని కమిటీ వేసి వ్యవసాయ కళాశాలకు కాలేజీ గుర్తింపునకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కమిటీ సిఫారసుల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ) ఈ కళాశాలకు గుర్తింపు ఇచ్చింది. ఈ క్రమంలోనే కోరుట్లలో కొనసాగుతున్న వ్యవసాయ కళాశాలను మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు బెజ్జంకి మండలానికి తరలించిన విషయం తెలిసిందే. ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్,నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం... కొవ్వొత్తుల ర్యాలీ



**కరీంనగర్,ఏప్రిల్25పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో 26మంది పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిన్న రాత్రి 7గం.కు మారుతి నగర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి మరియు కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపా సాగర్ తో పాటు పలువురు నాయకులు హాజరైనారు . ఈ సందర్భంగా పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు పాకిస్తాన్ మిలిటెంట్ల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి, కొయ్యడ వేణు మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాంలో తీవ్రవాదులు మతం పేరుతో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలిషివేసింది, ఈ ఉగ్రవాదు దాటిన ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా భారత్ కు సంఘీభావం తెలిపినప్పటికీ, ఉగ్రవాద నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఐకమత్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని, పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ముందుగానే హెచ్చరించినప్పటికీ కేంద్రంలోని రక్షణ వ్యవస్థ విఘ్నా వ్యవస్థ నిర్లక్ష్యం వహించడం వల్ల సరైన భద్రత ఏర్పాటు చేయకపోవడం పట్ల అమాయక ప్రజలు ముష్కరుల తూటాలకు బలి కావడం జరిగింది, ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పడానికి దేశంలోని ప్రతి పౌరుని రక్తం మరుగుతుందని, ఇప్పటికైనా ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి భారత్ కు మద్దతు తెలియజేస్తున్న దేశాలు ముందుకు రాకపోతే భవిష్యత్తులో మరింత నష్టం చూడవలసి వస్తుందని అన్నారు. మహర్షి, శ్రీకాంత్,అక్షయ్,శ్రీవాస్తవ భాను, సాయి చరణ్,పవన్,నితిన్, గౌతం,తరుణ్, సాయి రెడ్డి,రాహుల్ లడ్డు,సిద్ధార్థ్, రాకేష్, సాయి, రాజేష్ సుబేధరి,వెంకటేష్, సాయిరాం,సాయికుమార్, డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మనమంతా ఒక్కటై కదం తొక్కి కదులుదాం..

● మాజీ కుంకుమేశ్వర దేవాలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు



**పరకాల, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని, ఈనెల 27న వరంగల్ లో ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన రజితోత్సవ బహిరంగ సభ కు తెలంగాణ యావత్ రాష్ట్ర ప్రజలంతా ఒక్కటై కదం తొక్కుతూ కదిలి రావాలని పరకాల మాజీ కుంకుమేశ్వర దేవాలయం చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలంతా భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హాజరై బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని, టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలను ఆగమయ్యే రోజులు వచ్చాయని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగం ఆగమైందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రజలంతా మేల్కొని కాంగ్రెస్ పాలన నుండి విముక్తి పొందాలంటే.. బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపించుకొని కెసిఆర్ ని ముఖ్యమంత్రి ని చేయాలన్నారు. భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పురస్కరించుకున్నందున ఈనెల 27న జరిగే జరగబోయే టిఆర్ఎస్ రజితోత్సవ సభకు పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల నుండి గ్రామాల నుండి గులాబీ దండై ప్రజలంతా తరలివచ్చి, రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఉగ్రమూకల దుశ్చర్యకు నిరసనగా.. బీసీ రాజ్యాధికార సమితి, పద్మశాలి సంఘం నాయకులు కొవ్వొత్తులతో నిరసన






**హనుమకొండ, ఏప్రిల్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రమూకల దుశ్చర్యను భారత సార్వభౌమత్వంపై దాడిగా పరిగణిస్తున్నాం.కులాలు మతాలు వేరైనా ఈ దేశంలో పుట్టిన ప్రతీ భారత పౌరుడు దేశ సమగ్రతకు, భద్రతకు భంగం వాటిల్లితే సహించేది లేదని బీసీ రాజ్యాధికార సమితి పద్మశాలి నాయకులు ముక్త ఖంఠంతో నినదించారు. పహల్ గావ్ లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన 28 మంది పర్యాటకులకు క్రొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తూ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు,పద్మశాలి సంఘం నాయకులు, హన్మకొండ అంబెద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ లోని స్థానిక యువత మద్దతుతో లష్కర్ ఏ తోయిబా , అర్కత్ ఉల్ ముజాహిదీన్, జేషే మొహమ్మద్ వంటి ముష్కర గుంపులను ఏరివేయాలన్నారు. ఇందుకు వేలి ముద్రలు, ఫేస్ రికగ్నిషన్ లాంటి సాంకేతికతను విస్తృతంగా వాడాలని కోరారు. భారత దేశానికి ఆనుకొని ఉన్న దేశాలతో పటిష్ట ఫెన్సింగ్ ను నిర్మించాలన్నారు. ప్రపంచదేశాల మద్దతుతో పాకిస్తాన్, తీవ్రవాద సంస్థలపై ఉక్కు పాదం మోపాలని ప్రధానిని కోరారు . కులాలు మతాలు వేరైనా దేశ రక్షణ , దేశసార్వభౌమాధికార పరిరక్షణకు మేమంతా ఒక్కటై నిలుస్తాం అన్నారు ..మృతుల కుటుంభాలకు, భారత సైనికులకు, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అండగా మేమున్నాం అన్నారు. జమ్మూ, కాశ్మీర్ లో సురక్షితంగా లేని ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నో సేఫ్ జోన్ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి పాశవికమైనదని భారత ఆర్మీ నుండి త్వరలోనే ముష్కరులకు ప్రతిఘటన తప్పదని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో బిసి రాజ్యాధికార సమితి హన్మకొండ %డ% తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా ఆధ్వర్యం లో నిర్వహించ నైనది.ఇందులో వైద్యం రాజగోపాల్ టిపిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి , ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, బచ్చు ఆనందం పద్మశాలి సంఘం హనంకొండ జిల్లా.అధ్యక్షులు, కార్యదర్శులు కేదాశి వెంకన్న, సంతోష్,మార్తా రాజన్ బాబు, మధు, చక్రపాణి, వివేక్, బీసీ నాయకులు కాంతారావు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

● పాపం పాపం అంటే అదే శాపం అయింది...

**భూపాలపల్లి,టేకుమట్ల ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆశపడితిమి మోసపోతిమి,పాపం పాపం అంటే శాపం అయిందన్నారు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.ఈ రోజు టేకుమట్ల మండలంలోని గుమ్మడివెల్లి,బండపల్లి, కుందనపల్లి, వెల్లంపల్లి, ఎంపేడు, దుబ్యాల, మందలోరిపల్లి, ఆరెపల్లి, రాఘవరెడ్డిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.అదే విదంగా ఇటీవల జరిగిన జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమలో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకుల పై చేసిన మారణకాండని ఖండిస్తూ టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ తీసి అమరులైన వారికీ నివాళులర్పించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు

● చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని మురిసిపోయిన విద్యార్థులు

● జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బాపూర్, ములుగు జిల్లా వేదికగా ఘనంగా గెట్ టు గెదర్ వేడుకలు..



**ములుగు, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** వివిధ రంగాలలో వృత్తిపరంగా ఎక్కడెక్కడో స్థిరపడి, చదువు నేర్పిన గురువులను గుర్తుపెట్టుకుని సన్మానించాలి అనే ఆలోచనతో పూర్వ విద్యార్థులు అందరూ ఏకమై ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2002 – 03 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హాజరై విద్యార్థులను దీవించి, ఆశీర్వదించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి విద్యార్థులు ఒకరినొకరు చూసుకొని పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. అవధులు లేని ఆనందాన్ని పంచుకున్నారు. ఒరేయ్ ఎలా ఉన్నావ్ రా..! బాగున్నావా రా..! అంటూ అలనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. గురువుల చేత బెత్తం దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఆనంద భాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ, మీరు మీ తల్లి దండ్రులను, కుటుంబాలను, భార్య పిల్లలను, గౌరవించాలని, ప్రేమించాలని, ఆత్మీయంగా పలకరించాలని వారు తెలిపారు. మీరు ఏ పని చేసినా ఆ పనిని దైవంగా భావించాలని, పాజిటివ్ దృక్పథంతో, మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ మీరు,మీ పిల్లలు, మీ తల్లిదండ్రులు, అందరు క్షేమంగా ఉండాలని మనసారా దీవిస్తున్నామని వారు విద్యార్థులను ఆశీర్వదించి దీవించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకకు మమ్ములను హాజరు పరిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన వీరయ్య, జనార్ధన్, సంపత్, రామకృష్ణ, సంధ్య, పర్వీన్, రాజకుమార్, తో పాటు విద్యార్థిని విద్యార్థులు విజయ్, కిషన్, అరుణ, సునీత, సుమలత, కవిత, శిరీష, సురేందర్, ఆనంద్ తదితర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ తీగల గుట్టపల్లిలో భారీ క్యాండిల్ ర్యాలీ....



**కరీంనగర్,ఏప్రిల్25(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో కోదండ రామాలయ కమిటీ, ఉపాధ్యాయ సేవా సమితి, నిఫా, హిందూ సంఘాలు, మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తీగల గుట్టపల్లిలో మృతులకు సంతాపాన్ని తెలియజేసి, నివాళులర్పిస్తూ భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవా దులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కోదండ రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ పాకాల రామ్ రెడ్డి, నిఫా రాష్ట్ర అధ్యక్షులు కే యాదవ రాజు ,శ్రీ కోదండ రామాలయం ఉపాధ్యాయ సేవాసమితి సభ్యులు కాణిగంటి రాజమౌళి, అంజయ్య, హేమ నాగరాజు, ఓప్పుల కరుణాకర్, సదానందం, తునికే అశోక రాజు, జెల్ల నరేందర్, భరత కుమారస్వామి, పోతు ప్రభాకర్, శ్రీనివాస్,రఘునందన్,రాజురెడ్డి, దుగ్యాల భూమ రావు, మేచినేనిఅశోక్ రావు,రాజ్కుమార్,హిందూ సంఘాల నేతలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి





**భూపాలపల్లి, ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలోని జూబ్లీనగర్, రేగొండ, దమ్మన్నపేట, రూపిరెడ్డిపల్లి, కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట, దామరంచపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# జేఎన్టీయూహెచ్ మంథనిలో ఏడో రోజు కొనసాగుతున్న సమ్మె



**రామగిరి:ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కోఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఏడో రోజు వినూత్నంగా కొనసాగించారు.రాష్ట్రం లోనే అత్యంత ప్రమాద స్థాయి లో ఉన్న ఎండ తీవ్రతలో సైతం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా ఒంటి కాలుపై నిల్చొని కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన తెలిపారు.దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న మాలాంటి కాంట్రాక్టు అధ్యాపకులను గతంలో రెగ్యులర్ చేయడం జరిగిందని,అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన చట్టం ద్వారా రెగ్యులరైజ్ చేశారని తెలిపారు.మాకు కూడా న్యాయం జరగాలని కోరారు.

# రోడ్డు పార్కింగ్ నియమాలు పాటించకుండ ఆపిన లారిని డీ కొట్టిన ద్విచక్ర వాహనం

**భూపాలపల్లి :ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెలుగులోకి వచ్చిన విషయం కాటారం నుండి భూపాలపల్లి వెళ్లే జాతీయ రహదారి రోడ్ నెంబర్ 353 లో శుక్రవారం సాయంత్రం బల్ల సమ్మయ్య తండ్రి ముత్తిలింగం వయస్సు 55 గ్రామం నారాయణపూర్ మండలం వెంకటా పూర్,ములుగు జిల్లా అతడు రుద్రారం లో పెళ్ళికి వచ్చి మోటర్ సైకిల్ పై తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మేడిపల్లి వద్ద ఎలాంటి ఇండికేషన్ లేకుండా అజాగ్రత్తగా TS 25 T7869 నెంబర్ గల లారీని రోడ్డు పై నిలుపగ లారిని బలంగా డీకొనగా తలకు చేతికి తీవ్ర గాయాలు అయినాయి వెంటనే అక్కడ ఉన్నవారు 108 కి ఫోన్ చేయగా 108 లో భూపాలపల్లి లోని ప్రధాన హాస్పిటల్ కి తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించి సీరియస్ గా ఉండడం వలన హన్మకొండకు తరలించారు.



# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు...

**● బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**జగిత్యాల జిల్లా,ఏప్రిల్25(పీసీడబ్ల్యు న్యూస్):** ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్ గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు వైద్యాలయాలు విద్యాలయాలు అల్లా హ్ ఆలయాలు, స్త్రీ సంరక్షణ లాంటి ధర్మ కార్యాలకు కాకుండా ఫైవ్ స్టార్ హెూటళ్లు, షాపింగ్ మాల్స్ లాంటి వాటికి ఉపయోగించడం వాటి నుండి కూడా నామ మాత్రపు కిరాయి తీసుకుంటూఅవినీతికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డు న చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వక్ఫ్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్స్ బోర్డు కు మాత్రం 600 నుంచి ?1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు. 2005 - 6 వ సంవత్సరంలో నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీలు వక్ఫ్ బోర్డుల పరిపాలనలో పారదర్శకత, రికార్డుల డిజిటలైజేషన్, ఆస్తుల సమీక్ష, ముతావలీల పరిపాలనకు మార్గదర్శకాలు,వఫ్ఫ్ బోర్డులో పరిపాలన అధికారులకు ముస్లింలలోని అహమ్మదీయ మహమ్మదీయ దావూదీ, బొహ్రా, పాస్మండా వంటి అన్ని వర్గాలకు మహిళలకు సముచిత స్థానం కల్పించాలని సూచించారని వాటన్నిటినీ వత్తు సవరణ చట్టంలో క్రోడీకరించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు గమనిస్తే మంచిదని సింగిరెడ్డి కృష్ణారెడ్డి సూచించారు. మజీద్ కమిటీలు, దర్గా కమిటీలు, ఈద్గా కమిటీ లు వంటి వాటిలో ప్రభుత్వ జోక్యం ఉండదని వాటిని ముస్లిం పెద్దలు బేషుగ్గా నిర్వహించు కునేలా ప్రభుత్వ రక్షణ ఉంటుందని ఇట్టి విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు మజ్లిస్ సంస్థలు ఇంతకు ముందు సీ ఏ ఏ చట్ట సవరణ సమయంలో ముస్లింలు పౌరసత్వం కోల్పోతారని దుష్ప్రచారం చేశారని సి ఏ ఏ తో పౌరసత్వం కోల్పోయిన ఒక్క భారతీయ ముస్లిం ను కాంగ్రెస్ నాయకులు చూపించాలని ఆయన సవాల్ విసిరారు. అలాగే వక్ఫ్ చట్టం గురించి కూడా కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పొన్నం సాయి కుమార్ గౌడ్, సాయి కిరణ్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్,కొడిదిల రాజయ్య గడ్డం నడిపి మల్లేశం, రమ,కోన శ్రీనివాస్, పిల్లి రాజశేఖర్,మల్లేశం యాదవ్, గుండేటి గంగారం, .కిషన్, నీలం రవి, తిరుపతి, సందీప్, మారుతి, ఆనందం, శ్రీధర్ గౌడ్, సంఘ శంకర్, గోవర్ధన్ రెడ్డి, చిన్న మల్లేశం, రాజకుమార్, అనంత రెడ్డి, జీవన్ రెడ్డి, రాజేశం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని ఐక్యంగా అంతమొందించాలి

**● మత విభజనలు దేశానికి ప్రమాదకరం**

**● పహల్గాం ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి**

**● ఉగ్రదాడిపై నల్ల రిబ్బన్లతో జుమా నమాజ్‌కు హాజరైన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్...**



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహేల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుష, హేయమైన చర్య అని దేశ ప్రజలు ఒక్కటిగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొని టెర్రరిజాన్ని తుదముట్టించాలని, మత విభజనలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఘటనపై లోతైన దర్యాప్తు జరపాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్, నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎంఐఎం పార్టీ అధినేత భారీశ్వర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం నమాజ్ కు నల్ల రిబ్బన్లను కట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మృతులకు నివాళు లర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన వారందరి కోసం శుక్రవారం నమాజులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ.. అనేకసార్లు ప్రధాని, హెూం మంత్రి జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదం అంతమైందని అన్నారని, పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా నకిలీ నోట్లు టెర్రరిస్టులకు అందుబాటులో లేకుండా చేయాలనే నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వారం రోజుల క్రితం నకిలీ నోట్లు చెలామణిలోకి వచ్చాయని ఆర్.బి.ఐ చెప్పిందన్నారు. ప్రకటనలకు ఆచరణకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కాశ్మీర్ పోలీస్, మిలటరీ,నిఘా వ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్నాయని భద్రత ఏర్పాట్లు ఎందుకు తగు రీతిలో చేయలేదన్నారు. అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. ప్రజల భద్రత ఉగ్రవాదం అంతం కోసం ప్రభుత్వాలు పనిచేయలే కానీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తగదన్నారు. ఘటన జరిగిన తర్వాత 143 కోట్ల భారత పౌరులను ఐక్యంగా నిలబెట్టాల్సిన సమయంలో మతపరమైన సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతూ ఉండడం ఇది చాలా ప్రమాదకరం అన్నారు. మతకల్లోలాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఉగ్రవాదులకు కులం లేదు, మతం లేదు ఉగ్రవాదం అంతా విధ్వంసం తప్ప మరేది లేదని, ఉగ్రవాదాన్నీ అంతం చేయడం కోసం ప్రపంచ దేశాలు సైతం సహకరించుకుంటున్న విషయం మర్చిపోకూడదు అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలంటే భారతదేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, మతపరంగా రెచ్చగొడితే అది దేశానికి ప్రమాదం అని అన్నారు. కాశ్మీర్ ప్రజలు ఎప్పుడు మతోన్మాదులు కారని మతసామరస్యాన్ని కోరుకునే వారన్నారు. కాశ్మీర్ ప్రజలు విభజన సమయంలో ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, కావాలని కోరుకున్నారని, భూమి పంపకం కోసం పోరాటం జరిపారని గుర్తు చేశారు. పర్యాటకులు వెళితేనే కాశ్మీర్ ప్రజలు బతుకుతారని భవిష్యత్తు ఉంటుందని, మతసామరస్యాన్ని కోరుకుంటున్న అలాంటి వారిని మతం పేరుతో ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారని, ఉగ్రవాదుల నుండి తుపాకి గుంజుకునే ప్రయత్నంలో హార్స్ రైడర్ సయ్యద్ అదిల్ హైదర్ షా ను కాల్చి చంపారని ఆ యువకుడు ఒక ముస్లిం అని మర్చిపోకూడదన్నారు. దుర్మార్గమైన దాడి జరిగినప్పుడు దేశమంతా ఒకటిగా ఉండాల్సిన సమయంలో రొచ్చుగుంతలో చేపలు పట్టినట్లు కొంతమంది మతపరమైన చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది దేశ భద్రతకు, సమగ్రతకు, మత సమరస్యానికి హానికరమన్నారు. కేంద్రం బాధ్యతగా వ్యవహరించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షాకిర్ నప్ఫా, షకిలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీ ఎన్నిక హర్షనీయం

**● రంగయ్య పల్లి కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర...**





**భూపాలపల్లి,రేగొండ ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శుల కృషి ఎంతో కీలకమని అందువల్లే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నుకోబడుతున్నాయని అందులో రంగయ్య పల్లె గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎన్నిక కావడం హర్షనీయమనీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండలం లో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, రంగయ్య పల్లి గ్రామంలోని హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆలయం ప్రక్కనే గ్రామ పంచాయతీ భవనం ఉండటం అక్కడే పంచాయతీ కార్యదర్శి ఉండటం చూసి ఆమె నీ పిలిచి రంగయ్య పల్లి గ్రామం దేశ ములో ఉత్తమ పంచాయతీ గా ఎన్నిక అయ్యింది కదా అని అడిగారు. వెంటనే నాయకులతో శాలువా తెప్పించి పంచాయతీ కార్యదర్శి జీవిత నీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ కార్యదర్శిల కృషి మరువ లేనిదని ప్రతి కార్యదర్శి తమ సొంత గ్రామంగా భావించి అభివృద్ధి లో పోటీ పడి పనులు చేయాలన్నారు. భూపాలపల్లి జిల్లా కు ఉత్తమ జిల్లా అవార్డు తీసుకురావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు,రేగొండ మండల మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి,భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, పిఎసిఎస్ చైర్మన్ రేగొండ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొజ్జం రవి,నూనె మురళీధర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గుర్రాల వెంకటరెడ్డి ,గౌరవ అధ్యక్షులు బండి నిరంజన్,గుర్రాల శ్రీనివాసరెడ్డి,బండి శ్రీనివాస్,గంధం శ్రీనివాస్,నూనె రాజ్ కుమార్,బండి శోభన్ బాబు,కాంతాల ఆగ రెడ్డి,బలుగూరు లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రేగొండ మండలం రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సు

**రేగొండ :ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం రైతు వేదికలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, మండల ప్రత్యేక అధికారి సునీల్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటి చైర్మన్ మిష్టన్న, సింగిల్ విండో ఛైర్మన్ ఇజ్జన రావు తదితరులు.

## భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం



**భూపాలపల్లి :ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోరి కొత్తపల్లి మండలం, చిన్న కోడెపాకలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనాలను పరిశీలన



**రేగొండ :ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలన చేస్తున్న, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్భంగా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన గృహాలందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లికి ఊర్లోకి బస్సు రావాలని వినతిపత్రం

**మహా ముత్తారం :ఏప్రిల్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం మారుమూల గ్రామం సింగంపల్లి కీ బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మెయిన్ రోడ్డు నిమ్మగూడెం 15 కిలోమీటర్లు రావలిసిన పరిస్థితి ఉంది ఈ పరిస్థితి లో ప్రవేటు వాహనాలు ఆశ్రయ్యించాల్సి వస్తుంది మండల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులు అవుతున్నాయని పరిస్థితి గ్రహించి అధికారులు సింగంపల్లి కీ బస్సు సౌకర్యం కల్పించాలని ఈ రోజు భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు ప్రజాప్రతినిధులు చోరువ చూపి మాకు బస్సు వచ్చేలా చేయాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులు ధర్మంసొజు సుజాత, ఆధ్వర్యంలో గ్రామకమిటీ అధ్యక్షులు బంధం సారక్క, గ్రామకమిటీ కురుసం తిరుపతి, గ్రామయూత్ అధ్యక్షులు బక్కతట్ల నగేష్, జాగిరి రాజయ్య, బంధం సుగుణ, కల్గురీ నాగమణి, బంధం లక్ష్మి, తీర్వానాపెల్లి సునిత, కోరగాట్టి భాస్కర్, పాగె లక్ష్మి ,ముకోలోత్ శ్రీనివాస, తదితరులు పాల్గొన్నారు.



# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్



గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

---

## కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

- **పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు**
- **హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ వివానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.





## ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

- **టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి**
- **క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్**

**లాహోర్,ఏప్రిల్25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్య్ర సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు- అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

**• సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర**




కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు– నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు–ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# హిట్–3 పెద్దలకు మాత్రమే




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్ధంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు– నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు–కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు– తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెరట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యూందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు.




వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు.

శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు–, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు– మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు–న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్ధతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ– నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోందిసార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు –బాహుబలి 2– రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది.